# జిల్లాలో 513.2 మీ, మీ వర్షపాతం నమోదు



**అత్యధికంగా పాలకొల్లులో 70.4మీ.మీ వర్షపాతం నమోదు**

**పోడూరు, పెన్ పవర్, జూలై -28:** జిల్లాలో గడిచిన 24 గంటల్లో 513.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, శనివారం ఉదయం 8 గంటల నుండి ఆదివారం ఉదయం 8 గంటల వరకు ఈ వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. అత్యధికంగా 70.4 మిల్లీమీటర్ల వర్షపాతం పాలకొల్లు నమోదు కాగా అత్యల్పంగా 8.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. జిల్లాలోని 20 మండలాల్లో సరాసరి 25.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# రాష్ట్ర విభజన కన్నా జగన్రరెడ్డి పాలనతో ఎక్కువ నష్టం జరిగింది రాష్ట్రానిక.

- పథకాల పేరుతో అప్పులు తెచ్చి అడ్డగోలుగా దోపిడికి పాల్పడ్డాడు
-అసెంబ్లీ సమావేశాల నుంచి తప్పించుకోవడానికే ఢిల్లీలో దొంగ దీక్షలు
- జగన్ రెడ్డి తీరుపై మండిపడ్డ బొజ్జల సుధీర్ రెడ్డి



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, జూలై 28:**జగన్ రెడ్డి తన ఐదేళ్లలో పాలనలో ఆర్థిక విధ్వంసం రూ.12,93,216 కోట్లు అని, రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలోకి జగన్ రెడ్డి నెట్టాడని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గద్దనెక్కిన తరువాత ప్రజలకు, సహజవనరులు దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన తీర్పు పట్ల జగన్రెడ్డిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా... అసెంబ్లీ రాకుండా విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతూ మరోసారి తన నైజాన్ని బయటపెట్టుకున్నారని మండిపడ్డారు. అవినీతిపరుడు, నేరస్థుడు అయిన వ్యక్తిని శాసనమండలిలో నాయకుడిగా ఎన్నుకోవడం జగన్లోని నేర ప్రవృత్తిని బయట పెడుతుందన్నారు. చెరువు మీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అవుతుందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో జగన్రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశాడని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపడంతో పాటుగా ఏడాదికి చెల్లించాల్సిన అసలు,వడ్డీ రూ.71,881 కోట్లుగా ఉందన్నారు. రూ.100 ఆదాయానికి రూ.113 ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం దాపరించిందని మండిపడ్డారు. పథకాల పేరుతో అప్పులు తెచ్చి అడ్డగోలుగా దోచుకున్నారని, సంక్షేమం పేరు చెప్పి ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 దోపిడి చేవారని అన్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో ప్రస్తుతం పంచాయితీల్లో బ్లీచింగ్ కొనేందుకు కూడా డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన వైసీపీకి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, వైసీపీని 11 సీట్లకు పరిమితం చేస్తే నాకు ప్రధాన ప్రతిపక్ష హెరీదా ఇవ్వండి అంటూ న్యాయస్థానాలకు ఎక్కడం సిగ్గుచేటున్నారు. ఆర్థిక విధ్వంసానికి సమాధానం చెప్పే పరిస్థితిలో లేని జగన్రెడ్డి... తన హయాంలో విధ్వంసం చేసిన పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గోదావరి విస్తీర్ణం 2400 మీటర్లు అంటూ కొత్త భాష్యం చెబుతున్న జగన్ రెడ్డి... ఎప్పుడు ఇంజనీర్ అవతారం ఎత్తాడో అర్థం కావడం లేదన్నారు. నాడు కమీషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టులో ఏజెన్సీలను మార్చిన జగన్... తన మూర?త్వంతో తీసుకున్న నిర్ణయం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందన్నారు. ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ శిబిరం ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవరిస్తుందని, రెండు నెలలు కూడా నిండని కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ఢిల్లీలో ధర్నాలు చేయడం మతిలేనిపనని ధ్వజమెత్తారు. 36 మంది వైసీపీ కార్యకర్తలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం పొట్టనబెట్టుకుందని ఢిల్లీ మీడియాకు అసత్యాలు చెప్పిన జగన్రెడ్డిపై హైకోర్టు సూమోటోగా కేసు నమోదు చేయాలని బొజ్జల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బొజ్జల హెచ్చరించారు.

# 700 రోజులకు పైగా బొల్లినేని అన్నదాన కార్యక్రమం.

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 28:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రాచగున్నేరి మాజీ సర్పంచ్ ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు 700 రోజులకు పైగా అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతోంది, ఆదివారం కుడా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, పేద ప్రజలకు ప్రతిరోజ నిత్యం మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నారు, ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అన్న క్యాంటీన్ రద్దు చేసినప్పటి నుంచి నాడు 75వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు15.8.2022 నుంచి ఈరోజు దాక కూడా ఆ భగవంతుని ఆశీస్సులతో పేదవాళ్లకు అన్నదానం చేస్తున్నానని వారు తెలియజేశారు.








# 1985-86 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పలమనేరు జూలై 28,(పెన్ పవర్):**పెద్దపంజాని మండలం నిడిగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, 1985-86 విద్యా సంవత్సరంలో చదువుకొన్న పూర్వ విద్యార్థులు 35మంది గంగవరం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు కలిసి రోజంతా తమ హైస్కూల్ విద్యలోని అనుభూతులను పంచుకొని రోజంతా గడిపారు.ఇందులో గ్రూప్ గౌరవ అధ్యక్షులు కె.రత్నారెడ్డి,అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మరియు గ్రూప్ వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సభ్యులు ఆనంద్,చిన్న రెడ్డెమ్మ,గణపతి, అమరనాథరెడ్డి,ఎల్. భాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.